SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 831 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | ఆదివారం 21-06-2026

## అరుదైన వ్యాధిగ్రస్థులకు అండగా నిలిచేందుకు ముందుకొచ్చింది.



- ప్రత్యేక పాలసీపై కూటమి ప్రభుత్వం కసరత్తు..
- ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.
- 'నేషనల్ పాలసీ ఫర్ రేర్ డిసీజెస్-2021'కు అనుగుణంగా నూతన పాలసీని త్వరగా తయారు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుదైన వ్యాధిగ్రస్థులకు అండగా నిలిచేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు ప్రత్యేక పాలసీ రూపొందించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైనట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మిగతా 2లో

## తొలి ఏడాది ఎగ్గొట్టారు. రెండో సంవత్సరం రైతులకు కత్తెరేశారు.



- అన్నదాత సుఖీభవ కాదు దుఃఖీభవ.
- మూడో ఏడాది సైతం రైతులకు మోసమే. పెట్టుబడి సాయాన్ని చంద్రబాబు గారు మొక్కుబడి చేశారు.
- రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని అరకొర విధింపులతో మమ అనిపిస్తున్నారు. మిగతా 2లో

## మన సంస్కృతి వల్లే భారత్‌కు
# విశ్వగురు స్థానం

### యోగా వ్యాప్తికి బాబా రామ్‌దేవ్‌తో కలిసి పనిచేస్తాం
### అన్నదాత సుఖీభవ నిధుల విడుదల..

- ★భువనేశ్వరి దయ, కరుణ ఎందరికో ఆదర్శం
- ★ఉండవల్లి గుహల వద్ద బాబా రాందేవ్‌తో కలిసి యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు
- ★భారత సంస్కృతి, విలువలే దేశానికి విశ్వగురు స్థానాన్ని అందించాయని వ్యాఖ్య
- ★టెక్నాలజీకి యోగా వంటివి జోడించి, ఏపీని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని వెల్లడి
- ★ప్రకృతి వ్యవసాయం, సంజీవని ప్రాజెక్టులతో ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని స్పష్టీకరణ
- ★అమరావతిని కాలుష్య రహిత, నివాస యోగ్య నగరంగా నిర్మిస్తామని పునరుద్ఘాటన
- ★ప్రతి ఇంటికి యోగాను తీసుకెళ్లడమే లక్ష్యమని ప్రకటించిన సీఎం చంద్రబాబు
- ★యోగా వ్యాప్తి కోసం బాబా రామ్‌దేవ్‌తో కలిసి ప్రభుత్వం పనిచేస్తుందని వెల్లడి
- ★హైదరాబాద్ ప్లస్‌గా అమరావతిని నిర్మిస్తున్నట్లు కీలక వ్యాఖ్యలు
- ★టెక్నాలజీతో పాటు సంస్కృతి, ఆధ్యాత్మికత యువతకు ముఖ్యమని సూచన
- ★అర్థాంగి భువనేశ్వరికి సీఎం చంద్రబాబు భావోద్వేగ బర్త్‌డే విషెస్
- ★భార్య, తల్లి, వ్యాపారవేత్తగా ఆమె మా జీవితాల్లో వెలుగు నింపారని కొనియాడిన సీఎం
- ★నీలాంటి వ్యక్తి జీవిత భాగస్వామిగా లభించడం నా అదృష్టమంటూ పోస్ట్



మన మహోన్నత సంస్కృతి, విలువల వల్లే భారతదేశం ప్రపంచానికి విశ్వగురువుగా నిలిచిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ వారసత్వాన్ని కాపాడుకుని, భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. 'యోగాంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం ఉండవల్లి గుహల వద్ద యోగా గురు బాబా రాందేవ్ నిర్వహించిన యోగా సాధన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. యోగాంధ్ర లోగోతో ఉన్న చొక్కా ధరించి, రాందేవ్ ప్రదర్శించిన పలు యోగాసనాలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా రాందేవ్ బాబా.. చక్రాసనం, వృశ్చికాసనం, మయూరాసనం వంటి కఠినమైన ఆసనాలను ప్రదర్శించి, వాటి ప్రాముఖ్యతను ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం చంద్రబాబు

## 'జస్ట్ జోక్ చేశాను అంతే.."

- జీ7లో సరదా వ్యాఖ్యలపై వివరణ ఇచ్చుకున్న డొనాల్డ్ ట్రంప్
- ఫ్రాన్స్ వేదికగా జీ7 శిఖరాగ్ర సదస్సులో ప్రపంచ నాయకుల మధ్య అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన "నేనే బాస్" వ్యాఖ్య ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దానిపై ఆయన వివరణ ఇచ్చారు.



ఫ్రాన్స్ వేదికగా జీ7 శిఖరాగ్ర సదస్సులో ప్రపంచ నాయకుల మధ్య మిగతా 2లో

## మళ్లీ భీకర దాడులకు దిగిన ఇజ్రాయెల్


- పశ్చిమాసియాలో శాంతి దిశగా జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన కొద్ది గంటల్లోనే పరిస్థితి మళ్లీ ఉద్రిక్తతకు దారితీసింది.



పశ్చిమాసియాలో శాంతి దిశగా జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన కొద్ది గంటల్లోనే పరిస్థితి మళ్లీ ఉద్రిక్తతకు దారితీసింది. లెబనాన్‌లోని దక్షిణ ప్రాంతాలపై మిగతా 2లో

## మాస్కోలో బ్లాక్ రెయిన్!

- దాదాపు 200 డ్రోన్‌లతో ఉక్రెయిన్ రష్యా రాజధాని మాస్కోలోని రిఫైనరీపై దాడి చేసిన నేపథ్యంలో మాస్కోలోని కొన్ని ప్రాంతాల్లో నల్లటి చమురు బిందువులతో కూడిన వర్షం కురిసింది.



దాదాపు 200 డ్రోన్‌లతో ఉక్రెయిన్ రష్యా రాజధాని మాస్కోలోని రిఫైనరీపై మిగతా 2లో

## "సాయికృష్ణ బతికున్నాడా?
# చనిపోయాడా? అనేది చెప్పాలి"

### 48 గంటలైంది.. ఏం చేశారు చంద్రబాబూ?: మాజీ మంత్రి పేర్ని నాని

- "సాయికృష్ణ బతికున్నాడా? చనిపోయాడా? అనేది చెప్పాలి" అని మాజీ మంత్రి పేర్ని నాని డిమాండ్ చేశారు.
- సాయికృష్ణ అదృశ్యంపై తల్లి ఫిర్యాదు చేస్తే ఎవరూ పట్టించుకోలేదని అన్నారు.
- 40 రోజుల తర్వాత చంద్రబాబు ఈ ఘటనపై స్పందించారని తెలిపారు.మరోవైపు, క్రాంతికుమార్ గుళికలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడని, అతని కేసులో అనేక అనుమానాలు ఉన్నాయనిద పేర్ని నాని చెప్పారు.



"సాయికృష్ణ బతికున్నాడా? చనిపోయాడా? అనేది చెప్పాలి" అని మాజీ మంత్రి పేర్ని నాని డిమాండ్ చేశారు. శనివారం తాడేపల్లిలో పేర్ని నాని మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సాయికృష్ణ అదృశ్యంపై తల్లి ఫిర్యాదు చేస్తే ఎవరూ పట్టించుకోలేదని అన్నారు. మిగతా 2లో

## ప్రపంచమంతా భారత 'యువశక్తి' గురించే చర్చిస్తోంది



యావత్ ప్రపంచం మొత్తం భారత దేశంలోని యువశక్తి గురించే చర్చిస్తోందని భారత ప్రధాని నరేంద్ర మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు.
ఢిల్లీ వేదికగా 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన'కింద లబ్ధిదారులకు 2,400 కోట్ల నిధులను విడుదల చేశారు.

యావత్ ప్రపంచం మొత్తం భారత దేశంలోని యువశక్తి గురించే చర్చిస్తోందని భారత ప్రధాని నరేంద్ర మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ వేదికగా 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన'కింద లబ్ధిదారులకు 2,400 కోట్ల నిధులను విడుదల చేశారు. మిగతా 2లో

## అన్నదాత సంక్షేమమే
# ప్రభుత్వ తొలి ప్రాధాన్యం

### రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' తొలి విడత నిధులను శనివారం విడుదల చేయనున్నట్లు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు.
- 46.85 లక్షల రైతు కుటుంబాలకు రూ.3,125 కోట్లు జమకానున్నట్లు తెలిపారు.



'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' తొలి విడత నిధులను శనివారం విడుదల చేయనున్నట్లు మిగతా 2లో

## 1.90 లక్షల ఎకరాల చుక్కల భూములకు త్వరలో విముక్తి



- రాష్ట్రంలోని 1.90 లక్షల ఎకరాల చుక్కల భూములకు 10-15 రోజుల్లో విముక్తి కల్పిస్తామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.
- పరిపాలనా సౌలభ్యం కోసం మరిన్ని రెవెన్యూ డివిజన్లు చేస్తామన్నారు.

రాష్ట్రంలోని 1.90 లక్షల ఎకరాల చుక్కల భూములకు 10-15 రోజుల్లో విముక్తి కల్పిస్తామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. పరిపాలనా సౌలభ్యం కోసం మిగతా 2లో

## రాష్ట్రంలో కూటమి పాలనలో కుప్పకూలిన
# ప్రభుత్వ వ్యవస్థలు

### 'రెడ్ బుక్' రాజ్యాంగంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ
### అప్పుడే మీ పాపాలకు ప్రాయశ్చిత్తం దొరుతుంది
### 'అన్నదాత సుఖీభవ' లబ్ధిదారుల్లో కోతలు.

- రైతులకు కోతలు పెడుతున్న చంద్రబాబు
- చంద్రబాబు సాయికృష్ణ తల్లి కాళ్లు పట్టుకుని క్షమాపణ వేడుకో
- రానున్న రోజుల్లో రైతులు బాబుకు వాతలు పెట్టడం ఖాయం
- సాయికృష్ణ తల్లిని వైయస్.జగన్ పరామర్శ తర్వాత కళ్లు తెరిచిన చంద్రబాబు
- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను పూర్తిగా భ్రష్టు పట్టించి, 'రెడ్ బుక్' రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని వైయస్సార్సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
- విజయవాడ సాయికృష్ణ లాకప్ డెత్ దారుణంపై ప్రతిపక్ష నేత వైయస్ జగన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించే వరకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కనీస జ్ఞానం కూడా లేకపోయిందని మండిపడ్డారు.

నెల్లూరు: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను పూర్తిగా భ్రష్టు పట్టించి, 'రెడ్ బుక్' రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని వైయస్సార్సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరు వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... విజయవాడ సాయికృష్ణ మిగతా 2లో



## రాష్ట్రాభివృద్ధికి చోదకశక్తిగా పర్యాటకం



- రాష్ట్రంలో నూతన పర్యాటక విధానం ద్వారా రూ.20వేల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు.
- పబ్లిక్- ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో పర్యాటకాభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

రాష్ట్రంలో నూతన పర్యాటక విధానం ద్వారా రూ.20వేల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించామని పర్యాటక మిగతా 2లో

# ‘జస్ట్ జోక్ చేశాను అంతే..”

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన “నేనే బాస్” వ్యాఖ్య ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దానిపై ఆయన వివరణ ఇచ్చారు. ఈ వ్యాఖ్యను కొందరు అహంకారపూరితంగా భావించగా, మరికొందరు సరదా వ్యాఖ్యగా తీసుకున్నారు. అయితే తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో డొనాల్డ్ ట్రంప్ తన ఉద్దేశం పెత్తనం చెలాయించడం కాదని, కేవలం సరదాగా మాట్లాడానని స్పష్టం చేశారు. ‘ది ఆక్సియోస్ షో’లో మాట్లాడుతూ ట్రంప్, “నేను కేవలం సరదాగా ఉండటానికి ప్రయత్నించాను. నేను బాస్‌లా ప్రవర్తించాలని అనుకోలేదు. అది ఒక జోక్ మాత్రమే” అని తెలిపారు. జీ7 సమావేశ మందిరంలోకి ప్రవేశించిన సమయంలో ఇతర ప్రపంచ నాయకులు ఇప్పటికే తమ స్థానాల్లో కూర్చుని ఉన్నారని, ఆ దృశ్యాన్ని చూసి సరదాగా “నేనే బాస్” అని అన్నానని చెప్పారు.

# మళ్లీ భీకర దాడులకు దిగిన ఇజ్రాయెల్

ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు, డ్రోన్లతో జరిపిన దాడుల్లో పలువురు మృతి చెందినట్లు సమాచారం. దీంతో ఒప్పందం మొదటి దశలోనే తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. అమెరికా, ఇరాన్, ఖతార్ మధ్య ఒత్తిళ్లతో.. ఇజ్రాయెల్--హెజ్‌బోల్లా దిగి వచ్చాయి. దీంతో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. అయితే కొద్ది గంటల్లోనే దక్షిణ లెబనాన్‌లోని నబాటియే ప్రాంతంలో ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపింది. ఈ భీకర దాడుల్లో నివాస భవనాలు ధ్వంసమయ్యాయని లెబనాన్ నేషనల్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. తెల్లవారుజామున కూడా బాంబుల వర్షం కొనసాగినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. మొన్న ఇజ్రాయెల్--హెజ్‌బోల్లా మధ్య జరిగిన భీకర పోరులో లెబనాన్‌లో కనీసం 47 మంది మృతి చెందగా, ఇజ్రాయెల్ తరఫున నలుగురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. తాజా దాడులపై ఇజ్రాయెల్ స్పందించింది. కాల్పుల విరమణ ఉల్లంఘనలకు ప్రతిస్పందనగానే జరిగాయని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. హెజ్‌బోల్లా మిలిటరీ మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకున్నామని, భద్రతా ముప్పులు ఉన్న ప్రాంతాల్లో ఆపరేషన్లు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఇదే సమయంలో హెజ్‌బోల్లా కూడా ఇజ్రాయెల్‌పై ఆరోపణలు చేస్తూ, ఒప్పందాన్ని వారే ఉల్లంఘించారని పేర్కొంది. ఈ తాజా దాడులు ప్రాంతీయ దౌత్య ప్రయత్నాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

# మాస్కోలో బ్లాక్ రెయిన్!

దాడి చేసిన నేపథ్యంలో మాస్కోలోని కొన్ని ప్రాంతాల్లో నల్లటి చమురు బిందువులతో కూడిన వర్షం కురిసింది. పూర్తి స్థాయి యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యాపై ఉక్రెయిన్ జరిపిన అతిపెద్ద దాడి తర్వాత దగ్ధమైన రిఫైనరీ నుంచి దట్టమైన నల్లటి పొగలు ఆకాశాన్ని కమ్మేశాయి. ఈ ఘటనలో 17 మంది గాయపడినట్లు స్థానిక గవర్నర్ ఆండ్రీ వొరోబియోవ్ తెలిపారు. సన్నని చినుకుల వల్ల తమ దుస్తులపై నల్లని మరకలు పడ్డాయని మాస్కో ఆగ్నేయ భాగంలో నివసించే ప్రజలు బీబీసీకి తెలిపారు. అయితే చమురు వర్షం పడిందన్న వాదనలను ప్రభుత్వ అధికారులు తోసిపుచ్చారు. కాగా ప్రభావిత ప్రాంతంలోని నివాసితులు తమ కిటికీలను మూసి ఉంచాలని నగర అధికారిక టెలిగ్రామ్ చానల్ హెచ్చరించింది. అలాగే పిల్లలు, వృద్ధులు, ఆస్తమా ఉన్నవారు ఆ ప్రాంతం నుంచి తక్షణమే వెళ్లిపోవాలని సూచించింది. గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1,000 డ్రోన్లు, నాలుగు ఉక్రేనియన్ క్రూయిజ్ క్షిపణులను అడ్డుకుని ధ్వంసం చేసినట్లు రష్యా రక్షణ శాఖ తెలిపింది. దక్షిణ రోస్తోవ్ ప్రాంతంలోని ఒక చమురు డిపోపై జరిగిన దాడిలో ఒకరు మరణించారు. అయితే గతవారం కీవ్‌లోని ఒక ప్రముఖ మతపర కట్టడమైన ఫెచెర్స్ లావ్రాను దహనం చేసిన రష్యా చర్యకు ప్రతిస్పందన గానే డ్రోన్ దాడి జరిగిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. మా ఇల్లు తగలబడితే మీ ఇల్లూ తగలబడుతుందని ఆయన రష్యాను హెచ్చరించారు.

# అరుదైన వ్యాధిగ్రస్థులకు అండగా నిలిచేందుకు ముందుకొచ్చింది.

సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ‘నేషనల్ పాలసీ ఫర్ రేర్ డిసీజెస్-2021’కు అనుగుణంగా నూతన పాలసీని త్వరగా తయారు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వైద్య సేవలు, బాధితులకు తోడ్పాటును అందించేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ చెప్పారు. అలాగే మూడు రిఫరల్ కేంద్రాలు, ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. రేర్ డిసీజెస్ రిజిస్ట్రీ ఏర్పాటు, వైద్యులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరోవైపు పాలసీ తయారీపై సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు సత్యకుమార్ తెలిపారు. మంత్రి లోకేశ్ చొరవ తీసుకుని పాలసీ తయారీకి సలహాలు, సూచనలు ఇచ్చినట్లు చెప్పారు. అతి త్వరలో పాలసీని రూపొందించి అరుదైన వ్యాధిగ్రస్థులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి సత్యకుమార్ ధీమా వ్యక్తం చేశారు.

### తొలి ఏడాది ఎగ్గొట్టారు. రెండో సంవత్సరం రైతులకు కత్తెరేశారు.

మూడో ఏడాది సైతం రైతులకు మోసమే. పెట్టుబడి సాయాన్ని చంద్రబాబు గారు మొక్కుబడి చేశారు. రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని అరకొర విధింపులతో మమ అనిపిస్తున్నారు. రాష్ట్రంలో 80 లక్షల మంది అర్హత కలిగిన రైతన్నలు ఉంటే, ఈ ఏడాది సైతం ఇస్తున్నది కేవలం 46.86 లక్షల మందికే. ముచ్చటగా 30 లక్షల మంది రైతులకు మళ్లీ ఎగనామమే. తొలి ఏడాది ఎగ్గొట్టారు. రెండో సంవత్సరం రైతులకు కత్తెరేశారు. మూడో యేడు పథకాన్ని నామమాత్రం చేశారు. సుఖీభవను సగం సగం చేశారు. పంట నష్ట పరిహారాన్ని ఎగ్గొట్టారు. మద్దతు ధరలకు మంగళం పాడారు. పంట భీమాకి ధీమా లేకుండా చేశారు. ఎరువులు ఇవ్వకుండా రైతులను అరిగోస పెట్టారు. కార్డులు ఇస్తామని నమ్మబలికి 30 లక్షల మంది కౌలు రైతులను కకావికలం చేశారు. అండగా నిలబడడం కాదు.. వ్యవసాయాన్ని చేసింది దండుగ. రైతాంగాన్ని కూటమి ప్రభుత్వం మార్చింది అగమ్యగోచరం. అన్నదాత సుఖీభవపై చంద్రబాబు గారి పెట్టింది మడతపేచి. కేంద్రంతో సంబంధం లేకుండా అని చేసింది నమ్మకద్రోహం. తానే ప్రతి రైతుకు 20 వేలు ఇస్తామని, కేంద్రం ఇచ్చేది బోనస్ అని మాట మార్చడం రైతులకు చేసిన తీరని అన్యాయం. రాష్ట్ర రైతాంగంపై నిజంగా కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ్రావీ కిసాన్ సమ్మాన్ నిధి 6 వేలను జత చేయకుండా రాష్ట్ర ప్రభుత్వమే ప్రతి రైతుకి 20 వేలు ఇవ్వాలి. కౌలు రైతులకు సైతం సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలి. లేకుంటే ఇచ్చిన మాట తప్పినందుకు రైతులకు క్షమాపణలు చెప్పాలి.

# 1.90 లక్షల ఎకరాల చుక్కల భూములకు త్వరలో విముక్తి

మరిన్ని రెవెన్యూ డివిజన్లు చేస్తామన్నారు. ప్రజల భూహక్కుల పరిరక్షణలో ఏపీ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. రెండేళ్లలో రెవెన్యూ శాఖ విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చిందని శుక్రవారం అమరావతి సచివాలయంలో విలేకరులకు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 7.50 లక్షల భూ సమస్యలు వచ్చాయన్నారు. రీసర్వే 2.0ను పకడ్బందీగా నిర్వహించామని.. భూ యజమానులు తమ భూమి పక్కాగా వచ్చిందన్నాక పాస్ పుస్తకాలకు పంపామని వివరించారు. 1.33 లక్షల ఎకరాల గ్రామ సర్వీస్ ఇనాం భూములను విమ్ముక్తం చేశామని, 33 వేల ఎకరాల షరతుగల పట్టాలను విడుదల చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2.04 లక్షల ఎకరాలకు సంబంధించిన భూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి జిల్లా స్థాయి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఫ్రీహోల్డ్ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. భూముల మార్కెట్ విలువ పెంచాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలిపారు. 22ఏపై కూడా గతంలో ఇచ్చిన మెమో కన్నా ఇంకా బెటర్ మెమో ఇవ్వబోతున్నట్లు తెలిపారు.

# రాష్ట్రాభివృద్ధికి చోదకశక్తిగా పర్యాటకం

శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. పబ్లిక్- ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో పర్యాటకాభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఆయన విజయవాడలో మీడియాకు వివరించారు. పర్యాటక రంగాన్ని రాష్ట్రాభివృద్ధికి చోదకశక్తిగా మార్చి భారీ ఎత్తున ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో విప్లవాత్మక నిర్ణయాలను ప్రభుత్వం తీసుకుందని పేర్కొన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా, నూతన పర్యాటక పాలసీ 2024-29 వంటి వాటితో 117 ప్రముఖ సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకుని దాదాపు రూ.20 వేల కోట్ల భారీ పెట్టుబడులకు కృషి చేశామని మంత్రి వివరించారు. దీనిద్వారా 1,22,637 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పర్యాటకుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా బీచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలోని ఎనిమిది పర్యాటక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి రూ.428 కోట్ల నిధులు మంజూరయ్యాయని మంత్రి చెప్పారు. వాటిలో సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.97.52 కోట్లు, బొర్రా గుహలకు రూ.29.87 కోట్లు, అఖండ గోదావరి పునరుద్ధరణకు రూ.94.44 కోట్లు, గండికోట అభివృద్ధికి రూ.77.91 కోట్లు, అన్నవరం దేవస్థానానికి రూ.25.32కోట్లు, సింహచలం దేవస్థానానికి రూ.54.04 కోట్లు చొప్పున కేంద్రం అందించిందని వివరించారు. సీబీడీడీ కింద ‘అహోబిలం- ఏ స్పిరిట్యువల్ ఒడిస్సీ’కి రూ.24.96 కోట్లు, నాగార్జున సాగర్ బౌద్ధ సర్క్యూట్‌కు రూ.25 కోట్లు మంజూరయ్యాయని, వీటిని యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. సినిమా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. మళ్లీ నంది అవార్డులను ప్రారంభించనున్నట్లు దుర్గేశ్ ప్రకటించారు. ఈ ఏడాది చివర్లో నంది నాటకోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. పవన్‌కల్యాణ్‌పై వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి పేర్ని నాని సంస్కారహీనుడని దుర్గేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హనుమకొండలో అనారోగ్యంతో ఉన్న చిన్నారిని పవన్ పరామర్శిస్తే, దానిపై పేర్ని చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమని మండిపడ్డారు.

# మన సంస్కృతి వల్లే భారత్‌కు విశ్వగురు స్థానం

“బాబా రాందేవ్‌తో నాకు 30 ఏళ్ల అనుబంధం ఉంది. ఆయన యోగాను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. టెక్నాలజీ వ్యసనంగా మారకుండా ఉండాలంటే, దానికి యోగా, ఆధ్యాత్మికత వంటివి జోడించాలి. యోగాతో శరీరం, మెదడు అనుసంధానమవుతాయి,” అని అన్నారు. యోగాను ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు రాందేవ్‌కు దేశ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే 6-7 శతాబ్దాల నాటి చారిత్రక ఉండవల్లి గుహల వద్ద ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని బాబా రాందేవ్‌ను కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ కృషితో యోగాకు అంతర్జాతీయ గుర్తింపు లభించిందని, నేడు 190 దేశాలు యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయని గుర్తుచేశారు. ఆధ్యాత్మికతతో కూడిన వికసిత్ భారత్ సాధనలో ప్రధానికి అండగా నిలుస్తామని చెప్పారు. రాష్ట్రంలో ప్రజా ఆరోగ్యం కోసం ‘సంజీవని’ ప్రాజెక్టును అమలు చేస్తున్నామని, ఇందులో రోగ నివారణకు పెద్దపీట వేస్తూ యోగా, ప్రాణాయామం వంటి వాటిని చేర్చుతున్నామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంచడంతో పాటు, 20 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహిస్తున్నామని, రసాయన రహిత పంటల ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. దేవతల రాజధాని స్ఫూర్తితో ప్రజా రాజధాని అమరావతిని నిర్మిస్తున్నామని, భూములిచ్చిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. కాలుష్య రహిత, నివాస యోగ్య నగరంగా, అభివృద్ధి, ఆధ్యాత్మికత, పర్యాటకానికి పెద్దపీట వేస్తూ అమరావతిని భవిష్యత్ నగరంగా తీర్చిదిద్దుతామని ఆయన పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఇంటికీ యోగాను తీసుకెళ్లడమే లక్ష్యంగా యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. యోగాను రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌తో కలిసి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఉండవల్లి గుహల వద్ద శనివారం జరిగిన ‘యోగాంధ్ర’ కార్యక్రమంలో భాగంగా ఆయన జాతీయ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, అమరావతిని కేవలం పరిపాలనా రాజధానిగానే కాకుండా హెల్తీ, వెల్తీ, హ్యాపీ, ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గతంలో తాను నిర్మించిన సైబరాబాద్ తరహాలోనే, ఇప్పుడు అమరావతిని ‘హైదరాబాద్ ప్లస్’గా నిర్మిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. “సైబరాబాద్ నిర్మాణం తర్వాత అమరావతిని నిర్మించే అవకాశం భగవంతుడు నాకు ఇచ్చాడు. తెలంగాణకు హైదరాబాద్ ఎలాగైతే ప్రధాన ఆదాయ వనరుగా మారిందో, అదే స్థాయిలో అమరావతిని అభివృద్ధి చేస్తాం” అని అన్నారు. టెక్నాలజీని అనుసంధానిస్తూనే, అమరావతిని ఒక నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతామని వివరించారు. యోగా అనేది ప్రపంచానికి భారత్ ఇచ్చిన అమూల్యమైన బహుమతి అని, దాని ద్వారా మానసిక ఒత్తిడిని అధిగమించి ఏకాగ్రత సాధించవచ్చని తెలిపారు. టెక్నాలజీ ఒక్కటే సంపదను సృష్టించదని, భారతదేశానికి ఉన్న అసలైన శక్తి సంస్కృతి, ఆధ్యాత్మికత అని అన్నారు. ఈ రెండింటినీ సమన్వయం చేసుకుంటూ యువత ముందుకు సాగాలని చంద్రబాబు సూచించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అర్ధాంగి నారా భువనేశ్వరికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. భువనేశ్వరిని తన జీవితంలో వెలుగుగా అభివర్ణిస్తూ ప్రశంసలు కురిపించారు. “భార్యగా, తల్లిగా, వ్యాపారవేత్తగా మా అందరి జీవితాల్లో వెలుగు నింపే భువనేశ్వరికి పుట్టినరోజు శుభాకాంక్షలు” అంటూ చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. “నీ దయ, కరుణ, సానుకూల దృక్పథం ఎందరికో స్ఫూర్తినిచ్చాయి. నీ ఔదార్యంతో ఇతరులను ఉన్నత స్థానంలో నిలబెడతావు. నువ్వు చేపట్టే ప్రతి పాత్రకు అందాన్ని, ప్రయోజనాన్ని చేకూరుస్తావు” అని కొనియాడారు. “నీలాంటి అద్భుతమైన వ్యక్తి నా జీవిత భాగస్వామిగా లభించడం నా అదృష్టం. నీ బలం, ఆప్యాయత, మరెన్నో విధాలుగా నువ్వు ప్రతిరోజూ మా జీవితాలను ప్రకాశవంతం చేస్తున్నందుకు ధన్యవాదాలు. ఈ ఏడాది నీకు అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నాను” అని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు. పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా భువనేశ్వరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి.. రాష్ట్రవ్యాప్తంగా 27.50 లక్షల మంది విద్యార్థులకు కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి అన్న--అక్క మెంటార్‌షిప్ కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. అలాగే సుమారు రూ.150 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా క్రీడామౌలిక సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అంతకుముందు సీఎం రేవంత్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పొరేట్ స్కూళ్ల కంటే మెరుగ్గా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటే అద్భుత ఉదాహరణ అన్నారు. ‘అరవై ఏళ్ల సుదీర్ఘ పోరాటం, వందలాది మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలతో తెలంగాణ ఏర్పడింది. తెలంగాణ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని ప్రజాప్రభుత్వం సంపూర్ణంగా విశ్వశిస్తోంది. గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ బడుల మూసివేతతో విధ్వంసమైన విద్యా వ్యవస్థను వికాసం వైపు నడిపించాలని నిర్ణయించింది. అందుకే బడ్జెట్లో విద్య కోసం 8.5 శాతం నిధులు కేటాయించాం. విద్యాభివృద్ధికి రూ. 26,600 కోట్లు కేటాయించాం. దీన్ని ఖర్చుగా కాకుండా ఏభవిష్యత్ తరాలకు పెట్టుబడిగా భావిస్తున్నాం. మేం అధికారంలోకి రాగానే డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచాం.’ అని సీఎం రేవంత్ వివరించారు. ‘విద్యా శాఖకు మంత్రి లేడంటూ కొందరు మాట్లాడుతున్నారు. పదేళ్లు వాళ్లు చేసిన విధ్వంసంతో వందేళ్ల నష్టం జరిగింది. అందుకే విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి పేదలకు విద్య అందించాలని విద్యా శాఖను నా దగ్గరే పెట్టుకున్నా. ప్రీ ప్రైమరీ విధానం తీసుకొచ్చి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను పునరుద్ధరిస్తున్నాం. కుల వ్యవస్థను రూపుమాపాలనే లక్ష్యంతో సమీకృత గురుకులాలను తీసుకొస్తున్నాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున మంజూరు చేశాం.

# రాష్ట్రంలో కూటమి పాలనలో కుప్పకూలిన ప్రభుత్వ వ్యవస్థలు

లాకప్ డెత్ దారుణంపై ప్రతిపక్ష నేత వైయస్ జగన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించే వరకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కనీస జ్ఞానం కూడా లేకపోయిందని మండిపడ్డారు. వైయస్. జగన్ పర్యటనకు భయపడే చంద్రబాబు బాధితులను పిలిపించుకుని డ్రామాలు ఆడుతున్నారని, నా కొడుకును చంపేశారని ఒప్పుకుంటూ ఆ తల్లి కాళ్లు పట్టుకుని చంద్రబాబు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, జోగి రమేష్ సహా తనపై 27 అక్రమ కేసులు పెట్టి కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. అన్నదాత సుఖీభవ పథకంలో లబ్ధిదారులను కుదించి, కౌలు రైతులను ముంచేసి చంద్రబాబు రైతు వ్యతిరేకిగా మారారని, రాబోయే రోజుల్లో ఈ రాక్షస పాలనకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని కాకాణి హెచ్చరించారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రభుత్వాలు మారవచ్చు కానీ, వ్యవస్థలు మాత్రం పక్షపాతం లేకుండా తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుందని హితవు పలికారు. అయితే నేడు ఏపీలో తమకు నచ్చని వారిని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే రాజకీయ ప్రత్యర్థులను ఎలా అరెస్ట్ చేయాలి, ఏ విధంగా థర్డ్ డిగ్రీ టార్చర్ పెట్టాలి, చివరికి లాకప్ డెత్ పేరిట ఎలా హత్య చేయాలనే ఏకైక అజెండాతో పోలీస్ యంత్రాంగం పనిచేస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే..ప్రభుత్వాన్ని నిలదీసే వారిపై పాత కేసులు ఉంటే తిరగదోడుతున్నారు.. లేకపోతే కొత్తగా తప్పుడు కేసులను సృష్టించి బనాయిస్తున్నారు. సాక్ష్యాలు లేకపోతే టీడీపీ సానుభూతిపరులనే సాక్షులుగా కోర్టుల ముందు నిలబెడుతున్నారు. కోర్టులలో ఈ అక్రమ కేసులు నిలబడవని వీరికీ తెలుసు. అందుకే, న్యాయస్థానం ఒక కేసులో బెయిల్ ఇచ్చే సమయానికి, మరో అక్రమ కేసులో పీటీ (ఘ) వారంట్ వేసి నిందితులను జైలు నుంచి బయటకు రాకుండా నెలల తరబడి వేధిస్తున్నారు. పిన్నెల్లి సోదరులపై కక్షసాధింపు: మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డిలను అక్రమంగా రెండు నెలలు జైల్లో పెట్టారు. టీడీపీలోని రెండు వర్గాల అంతర్గత విభేదాల వల్లే ఆ హత్య జరిగిందని సాక్షాత్తూ జిల్లా ఎస్పీనే ప్రకటించినా.. ఆ నిజాన్ని పక్కనబెట్టి పిన్నెల్లి సోదరులను కేసులో ఇరికించి వేధించారు. ఈ రెండేళ్ల కూటమి పాలనలో నాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సహా ఏకంగా 27 అక్రమ కేసులు నమోదు చేశారు. ఎవరో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టును ఫార్వార్డ్ చేసినా కేసు పెడుతున్నారు. నేను జైల్లో ఉన్నప్పుడు సిట్ డీఎస్పీ, సీఐడీ డీఎస్పీ, బాపట్ల, ఒంగోలు రూరల్ అధికారులు క్యూ కట్టి మరీ నోటీసులు ఇచ్చారంటే వ్యవస్థలు ఎంతలా కుప్పకూలిపోయాయో అర్థమవుతోంది. టీడీపీ నేతలు అడ్డగోలుగా నడిపిస్తున్న ‘నకిలీ మద్యం’ కుటీర పరిశ్రమను అడ్డంగా పట్టించినందుకు మాజీ మంత్రి జోగి రమేష్‌ను కేసులో ఇరికించడమే కాకుండా, వారి ఇంటిపై దాడులు చేసి ధ్వంసం చేశారు. దళిత యువ వైద్యుడు శ్రీకాంత్ ఒక వాలంటీర్ కుటుంబానికి అండగా నిలిచినందుకు అతనిపై కేసులు పెట్టారు. అన్యాయాన్ని ప్రశ్నించినందుకు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై దాడులు చేశారు. డీసీఎంఎస్ (ఇజమీా) అధ్యక్షుడు వి. చలపతిపై పాత కేసును తిరగదోడి, ఏ సెక్షన్లు పెడితే ఎక్కువ కాలం జైల్లో ఉంచవచ్చో చూసుకుని మరీ లోపల వేశారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడానికి వెళ్లిన కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిపై అక్రమ కేసులు బనాయించి, అనారోగ్యంతో ఉన్నా మూడు నెలలు జైల్లో పెట్టారు. దీనిపై మాజీ ఏజీ పొన్నవోలు సుధాకరరెడ్డి హైకోర్టులో సాక్ష్యాలు చూపాకే నిన్న బెయిల్ వచ్చింది. జర్నలిజంలో లెజెండ్ లాంటి కొమ్మినేని శ్రీనివాసరావుపై అక్రమంగా కేసులు పెట్టారు. పోసాని మురళి పాత కేసును తిరగదోడి రాష్ట్రంలోని జైళ్లన్నీ తిప్పి హింసించారు. ప్రొఫెసర్ నాగేశ్వరరావును సైతం వదలకుండా వేధించారు. విజయవాడ గాదె సాయికృష్ణ లాకప్ డెత్, పేరుపోగు క్రాంతి కుమార్ సెల్ఫీ వీడియో ఆత్మహత్యలపై చంద్రబాబు, హోంమంత్రి అనిత సమాధానం చెప్పాలి. సాయికృష్ణను మార్కాపురం నుంచి పట్టుకొచ్చి హోటల్‌లో చిత్రహింసలు పెట్టి చంపేస్తే.. మొదట సీఐ నాగరాజును వీఆర్‌కు పంపి చేతులు దులుపుకున్నారు. కానీ వైయస్సార్‌సీపీ శ్రేణులు నిలదీసి, నిన్న మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు స్వయంగా బాధిత తల్లిని పరామర్శించాకే చంద్రబాబుకు జ్ఞానోదయం అయింది. జగన్ గారు వెళ్లాకే భయపడి కేసు నమోదు చేసి, ఆ తల్లిని సీఎం ఆఫీసుకు పిలిపించుకుని మాట్లాడారు. ఈ విషయంలో చంద్రబాబుకు వైయస్ జగన్ మార్గదర్శిగా నిలిచారు. “చంద్రబాబూ.. మీరు ఆ తల్లి చేతులు కాదు.. కాళ్లు పట్టుకుని క్షమాపణ వేడుకోవాలి. మీ ‘రెడ్ బుక్’ రాజ్యాంగం, మీ పోలీసుల వల్లే కొడుకును కోల్పోయానని ఒప్పుకోవాలి.” సీఐ నాగరాజు వేధింపుల వల్లే చనిపోతున్నానని దళిత యువకుడు క్రాంతి కుమార్ సెల్ఫీ వీడియో పెట్టి ఆత్మహత్య చేసుకున్నా ఈ ప్రభుత్వానికి చలనం లేదు.

# “సాయికృష్ణ బతికున్నాడా? చనిపోయాడా? అనేది చెప్పాలి”

40 రోజుల తర్వాత చంద్రబాబు ఈ ఘటనపై స్పందించారని తెలిపారు. మరోవైపు, క్రాంతికుమార్ గుళికలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడని, అతని కేసులో అనేక అనుమానాలు ఉన్నాయని పేర్ని నాని చెప్పారు. “సాయికృష్ణ కేసును నీరుగార్చాలని చూస్తున్నారు. సాయికృష్ణ కేసు చంద్రబాబు పీకల మీదకు రావడంతో అతని తల్లిని పిలిపించుకుని మాట్లాడారు. మరి క్రాంతికుమార్ కుటుంబాన్ని ఎందుకు పిలిపించలేదు? ఎస్సీ కులస్తుడైన క్రాంతికుమార్ కుటుంబానికి ఓదార్పు అవసరం లేదా?” అని నిలదీశారు.

కేసు రీఓపెన్ ఎందుకు చేయలేదు?

క్రాంతికుమార్ వీడియో బయటకు వచ్చాక కేసు రీఓపెన్ ఎందుకు చేయలేదని పేర్ని నాని ప్రశ్నించారు. “సాయికృష్ణ మిస్సింగ్ పై 40 రోజుల క్రితమే న్యాయవాది కనకదుర్గ ఫిర్యాదు చేసినా సీపీ ఎందుకు స్పందించలేదు? సీపీ రాజశేఖర్ ఆధ్వర్యంలోనే టాస్క్‌ఫోర్స్ పని చేస్తుంది. అలాంటి టాస్క్‌ఫోర్స్ అధికారులే వెళ్లి సాయికృష్ణను పట్టుకువచ్చారు. ఆ తర్వాత ఏం జరిగిందో ఎందుకు బయట పెట్టటం లేదు? సీఐ నాగరాజు క్రైం విచారణలో ఆరితేరిన అధికారి. అలాంటి వ్యక్తి సాయికృష్ణను కృష్ణలంక శ్మశాన వాటికలోనే ఎందుకు దహనం చేయిస్తారు? విచారణ అధికారులు కేవలం అదే శ్మశాన వాటికకే ఎలా వెళ్లారు? అక్కడ ఏమైనా ఆధారాలు దొరికాయా? సీపీ రాజశేఖర్ బాబుకు తెలియకుండానే ఇదంతా జరిగిందా? విచారణాధికారి డీఎస్ కిషోర్ తన పైస్థాయి అధికారులను విచారించగలరా? సీఐ నాగరాజుపై కేసు నమోదు చేసి 48 గంటలయినా అతన్ని ఎందుకు అరెస్టు చేయలేదు? సాయికృష్ణ కేసులో ప్రజల్లో ఎన్నో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముద్దాయిగా ఉన్న సీఐ నాగరాజును ఎందుకు విచారించరు? కేసులో సీపీ పాత్ర ఉందని అందరిలోనూ అనుమానాలు ఉన్నాయి. విజయవాడ సీపీ నాయకత్వంలోనే ఇవన్నీ జరుగుతున్నాయి. సీపీ చేతుల్లో ఉన్న టాస్క్‌ఫోర్స్ అధికారులను ఎలా విచారణ చేస్తారు?” అని ప్రశ్నించారు. సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి కి భరోసా ఇచ్చి 48 గంటలైందని, ఏం చేశారు చంద్రబాబూ అంటూ మాజీ మంత్రి పేర్ని నాని ప్రశ్నించారు. సాయికృష్ణ మిస్సింగ్ నేపథ్యంలో అతని కుటుంబసభ్యులకు న్యాయం చేస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీపై పేర్ని నాని స్పందించారు. సాయికృష్ణ అదృశ్యంపై చాలా అనుమానాలున్నాయని, అసలు అతడు బతికున్నాడో?.. చనిపోయాడో?.. ఇప్పటికీ చెప్పలేదన్నారు. మార్కాపురం నుంచి విజయవాడ కృష్ణలంక తీసుకెళ్లిన తర్వాత సాయికృష్ణను ఏం చేశారని పేర్నినాని ప్రశ్నించారు. విజయవాడ సీపీ ఆదేశాలతోనే ఇదంతా జరిగిందనే సందేహాలున్నాయన్నారు. సాయికృష్ణ మిస్సింగ్ అయి 40 రోజులైందని.. పోలీసుల దాష్టీకాలపై చర్యలేవని పేర్నినాని నిలదీశారు. కృష్ణలంక జ× నాగరాజు వేధింపులతో మరో వ్యక్తి క్రాంత్ కుమార్ సూసైడ్ చేసుకున్నాడని, మాత్రం సెల్ఫీ వీడియో గురించి ప్రస్తావించలేదని చెప్పారు.

# అన్నదాత సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. 46.85 లక్షల రైతు కుటుంబాలకు రూ.3,125 కోట్లు జమకానున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లింగంగుంట్ల నుంచి నిధులను విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేల చొప్పున జమ అవుతాయన్నారు. రాష్ట్ర వాటాగా రూ.2,342.92 కోట్లు విడుదల చేయనుండగా, కేంద్ర పీఎం కిసాన్ వాటాగా రూ.782.55 కోట్లు జమకానున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీల అమలులో మరో కీలక అడుగు పడిందని మంత్రి తెలిపారు. రైతుల పెట్టుబడి భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని తెలిపారు. అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నేరుగా రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ నిధులు జమకానున్నాయన్నారు. రైతు కుటుంబాల ఆర్థిక భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అన్నదాత సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణి అధికారుల పీఆర్పీ చెల్లింపునకు డిప్యూటీ సీఎం లంచం అడుగుతున్నారని ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో అంతలా అవినీతి పెరిగిపోయిందని అన్నారు. నిషేధిత డిటోనేటర్ల కొనుగోలు, కారుణ్య నియామకాలు, మెడికల్ బోర్డు లాంటి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వానికి జూలై 20 వరకు డెడ్ లైన్ విధించారు. ఏ మైన్‌కు వెళ్లినా రెండు ప్రధాన సమస్యలు కనిపిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం సింగరేణికి ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వకపోవడం వల్ల సంస్థ నష్టాల్లో కూరుకుపోయి కార్మికులకు ఇవ్వాల్సిన పనిముట్లు ఇవ్వడంలేదన్నారు. దానివల్ల కార్మికుల భద్రతకు ముప్పు కలుగుతోందని వ్యాఖ్యానించారు. కార్మికులకు హక్కుగా ఉన్న కారుణ్య నియామకాలను ఇవ్వడంలేదని విమర్శించారు. కార్మికుల హక్కుల గురించి వెనకడుగు వేసే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సింగరేణిలో కనీసం మంచినీరు, ఆక్సిజన్ ఇవ్వలేదని పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. సింగరేణి సంస్థ మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి పెండింగ్‌లో ఉన్న 1200 మందికి ఉద్యోగాలు ఇవ్వకుంటే నెల అనంతరం నిరాహార దీక్ష చేపడతామని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కవిత హెచ్చరించారు. . కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను నష్టాల్లో నడిపిస్తుందని కార్మికులకు తీరని అన్యాయం చేసిందని ఆమె ఆరోపించారు.

# పపంచమంతా భారత ‘యువశక్తి’ గురించే చర్చిస్తోంది

అనంతరం ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. నిధులను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ప్రముఖ నేతలంతా నేడు భారతదేశ ‘యువశక్తి’ మరియు వారి అసాధారణ సామర్థ్యం గురించే చర్చిస్తున్నారని తెలిపారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు దేశవ్యాప్తంగా దాదాపు 70 లక్షల (7 మిలియన్) కొత్త ఉద్యోగాలు సృష్టించబడి, తొలిసారి ఉద్యోగాల్లో చేరిన యువతకు సామాజిక భద్రత లభించిందని ప్రధాని గర్వంగా ప్రకటించారు. ఉద్యోగంలో చేరి ఆరు నెలలు పూర్తి చేసుకున్న 10 లక్షల (1 మిలియన్) మంది లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి ?2,000 కోట్లకు పైగా నగదును నేరుగా బదిలీ చేశామని, ఈ మొత్తం వారి కష్టానికి లభించిన ప్రభుత్వ గుర్తింపు అని కొనియాడారు. మొదటిసారి ఈపీఎఫ్ఓ పరిధిలోకి వచ్చే యువతకు ఈ పథకం కింద నెల వేతనంగా గరిష్ఠంగా ?15,000 వరకు రెండు విడతల్లో అందుతుందని, కొత్త ఉద్యోగాలను సృష్టించే యజమానులకు కూడా ప్రతి ఉద్యోగిపై నెలకు ?3,000 ప్రోత్సాహకం లభిస్తుందని వివరించారు. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కులు కలిగిన దేశాల్లో ఒకటి అని, అందుకే వికసిత్ భారత్ మార్గం యువత కలలు, నైపుణ్యాల ద్వారానే సాధ్యమవుతుందని ప్రధాని స్పష్టం చేశారు. గత 12 ఏళ్లలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మ్యానుఫ్యాక్చరింగ్, డిజిటల్ ఎకానమీ, స్పేస్, స్టార్టప్స్ వంటి అన్ని రంగాల్లో ఉపాధి మార్గాలను పటిష్టం చేశామని, ఒకప్పుడు దేశంలో కేవలం 500 స్టార్టప్‌లు ఉంటే నేడు ప్రతి జిల్లాకు విస్తరించి 2 లక్షలు దాటాయని పేర్కొన్నారు. ఒకప్పుడు భారతదేశం కోసం కనీసం కిటికీ కూడా తెరవని ప్రపంచం, నేడు సుమారు 40 దేశాలతో కుదుర్చుకున్న ‘ఉచిత వాణిజ్య ఒప్పందాల’ (ఖీూం) ద్వారా భారతీయ పరిశ్రమలకు, యువ ప్రొఫెషనల్స్‌కు లక్షలాది సరికొత్త అవకాశాల తలుపులు తెరుస్తోందని చెప్పారు. భవిష్యత్ ఆర్థిక వ్యవస్థ మరియు అధునాతన సాంకేతికతను నడిపించడానికి భారతదేశం తన యువతను ‘ఫ్యూచర్ రెడీ’గా తీర్చిదిద్దుతోందని, ‘మేక్ ఇన్ ఇండియా’ బ్రాండ్లకు గ్లోబల్ మార్కెట్‌లో అద్భుతమైన ఆదరణ వస్తోందని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో రాణించాలంటే ప్రపంచ అత్యుత్తమ ప్రమాణాలను అందుకోవాలని పిలుపునిస్తూ.. ప్రపంచం మనపై పెట్టుకున్న భారీ అంచనాలను భారతీయ యువత తమ అసాధారణ సామర్థ్యంతో అధిగమిస్తారనే పూర్తి నమ్మకం తనకు ఉందని ప్రధాని మోదీ సగర్వంగా ప్రకటించారు. శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించిన అనంతరం నేతలు గృహప్రవేశం చేశారు. అంతకు ముందు పార్టీ కార్యాలయం ముందు జనసేన జెండాను ఎగురవేసిన పవన్ కల్యాణ్, పార్టీ శ్రేణులకు అభివాదం చేశారు. తెలంగాణలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడానికి, రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన పోరాటాలు, పార్టీ సంస్థాగత కార్యకలాపాలను ముమ్మరం చేయడానికి ఈ నూతన కార్యాలయం ప్రధాన వేదికగా నిలవనుందని పార్టీ శ్రేణులు వెల్లడించారు. సరికొత్త హంగులతో సిద్ధమైన ఈ ఆఫీస్ ప్రారంభోత్సవం తో మణికొండ పరిసర ప్రాంతాల్లో జనసైనికుల కోలాహలం, సందడి నెలకొంది. రాష్ట్రంలో పచ్చదనాన్ని 50శాతానికి పెంచడమే లక్ష్యంగా ‘గ్రీనింగ్ సొసైటీ’ ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అటవీశాఖ అధికారులను ఆదేశించారు. జూలై 3వ తేదీ నాటికి సొసైటీ ఏర్పాటు ప్రక్రియ పూర్తి కావాలన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో అటవీశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

# డోన్ లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల









డోన్ టౌన్, జూన్ 20,(సీమ కిరణం న్యూస్): డోన్ పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద నిర్వహించిన స్వర్ణ ఆంధ్రా -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ మరియు ప్లాస్టిక్ వినియోగ నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరిశుభ్రమైన డోన్ పట్టణ నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఒకసారి ఉపయోగించి పారేసే ప్లాస్టిక్ వస్తువులు పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తున్నాయని, భవిష్యత్ తరాల కోసం ప్రకృతిని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, గ్లాసులు, ప్లేట్లు మరియు ఇతర నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. డోన్ నియోజకవర్గాన్ని ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి కుటుంబం, ప్రతి వ్యాపార సంస్థ మరియు ప్రతి విద్యాసంస్థ భాగస్వాములు కావాలని కోరారు. బట్ట సంచులు, జూట్ బ్యాగులు మరియు పర్యావరణహిత ప్రత్యామ్నాయాల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్రా -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పరిశుభ్రతతో పాటు ప్రజల్లో సామాజిక బాధ్యత పెంపొందించడం లక్ష్యమని తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛతను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని, డోన్ పట్టణాన్ని ఆదర్శవంతమైన పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, పారిశుద్ధ్య సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నీట్ (NEET-UG) పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి

**జిల్లాలో 16 పరీక్షా కేంద్రాల్లో హాజరు కానున్న 4,995 మంది విద్యార్థులు**

**విద్యార్థులు మధ్యాహ్నం 1:30 గంటలలోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి**

**త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ క్యాంపులు, అంబులెన్స్‌లు, బ్యాకప్ జనరేటర్లు సిద్ధం**

**విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాయాలి – ఆల్ ది బెస్ట్."-- జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**






కర్నూలు, (సీమ కిరణం న్యూస్): జూన్ 20: జూన్ 21న నిర్వహించనున్న జాతీయ అర్హత మరియు ప్రవేశ పరీక్ష (నీట్-యూజీ)ను జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నీట్ పరీక్ష నిర్వహణ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ, ముఖ్యమంత్రి పర్యటన అంశాలపై నిర్వహించిన మీడియా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో మొత్తం 16 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, 4,995 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షను ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు. పరీక్ష నిర్వహణ కోసం ఇద్దరు సిటీ కోఆర్డినేటర్లను నియమించగా, వారు 16 మంది చీఫ్ సూపరింటెండెంట్లతో సమన్వయం చేస్తూ మొత్తం ప్రక్రియను పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు, నోడల్ అధికారులకు ప్రత్యేక ఓరియంటేషన్, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రశ్నాపత్రాల స్టోరేజ్ పాయింట్ వద్ద నిరంతర భద్రతా సిబ్బందిని నియమించామని, స్టోరేజ్ పాయింట్ నుంచి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాల తరలింపు సమయంలో చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు, ఇద్దరు సాయుధ సీఆర్పీఎఫ్ సిబ్బంది పర్యవేక్షణలో తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ కోసం ప్రతి కేంద్రానికి ఒక తహసీల్దార్ స్థాయి ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌ను నియమించామని, ప్రతి నాలుగు కేంద్రాలకు ఒక జిల్లా స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించి ప్రత్యేక బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటి మానిటరింగ్ వ్యవస్థలను అనుసంధానం చేసినట్లు తెలిపారు. పోలీసు శాఖ తరఫున ఫ్రిస్కింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు అవసరమైన ఫ్రిస్కింగ్ పరికరాలను కూడా సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలు ఉదయం వేళల్లోనే ముగియనున్నందున, నీట్ పరీక్ష నిర్వహణకు ఎలాంటి అంతరాయం కలగకుండా రహదారులు, ట్రాఫిక్ మార్గాలను ముందుగానే క్లియర్ చేసే చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుందని, ప్రత్యేక అవసరాల దృష్ట్యా అదనంగా 15 నిమిషాల సమయం కల్పించే అంశంపై సంబంధిత అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. పరీక్ష అనంతరం సమాధాన పత్రాల సేకరణ, భద్రపరచడం, పోస్టల్ శాఖతో సమన్వయం చేసి వాటిని సకాలంలో గమ్యస్థానాలకు పంపించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వాతావరణ శాఖ నుంచి వర్ష సూచనలు ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. అవసరానికి అనుగుణంగా అదనపు బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు, పరీక్షా కేంద్రాలకు సులభ రవాణా సౌకర్యాలు కల్పించినట్లు వెల్లడించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ క్యాంపులు, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు వైద్యుల ఫోన్ నంబర్లను ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, ప్రతి పరీక్షా కేంద్రంలో బ్యాకప్ జనరేటర్లను సిద్ధంగా ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. మీడియా ద్వారా విద్యార్థులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఈరోజు రాత్రి త్వరగా నిద్రపోయి తగిన విశ్రాంతి తీసుకోవాలని, పరీక్షా కేంద్రాలకు మధ్యాహ్నం 1:30 గంటలలోపు తప్పనిసరిగా చేరుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు సహా ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులతో పాటు వచ్చే తల్లిదండ్రుల కోసం ప్రత్యేక వెయిటింగ్ ఏరియాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షకు హాజరై తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

**"విద్యార్థులు విజయవంతంగా పరీక్ష రాయాలని ఆకాంక్షిస్తున్నాం. ఆల్ ది బెస్ట్." అని కలెక్టర్ పేర్కొన్నారు.**

అంతకుముందు నీట్-యూజీ పరీక్ష నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయిప్రసాద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లతో ఈ పరీక్షను సక్రమంగా, సజావుగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలెక్టర్లను ఆదేశించారు.

# అందరి సహకారంతోనే నగర పరిశుభ్రత





**జిల్లా కలెక్టర్, నగరపాలక ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ. సిరి**

**కలెక్టరేట్ ప్రాంగణంలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం**

**పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన పెరగాలి**

**వీధుల్లో వ్యర్థాలు వేస్తే జరిమానా తప్పదు**

కర్నూలు (సీమ కిరణం న్యూస్): జూన్ 20 : ప్రజలందరి సహకారంతోనే నగర పరిశుభ్రత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్, నగరపాలక ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టర్, కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి స్వర్ణ ఆంధ్ర – **స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రజలు, ఉద్యోగులచే స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.**

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..** గత నాలుగు వారాలుగా వివిధ అంశాలతో ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని, ఇది ప్రత్యేక డ్రైవ్‌గా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన పెరగాలని, చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయకుండా తడి, పొడి, హానికరమైన, ప్రత్యేకమైన వ్యర్థాలను వేర్వేరుగా చేసి మున్సిపల్ వాహనాలకే అప్పగించడం విధిగా భావించాలని సూచించారు. పర్యావరణానికి హాని కలిగించే వ్యక్తులకు జరిమానాలు విధించే అధికారాలను దేశ అత్యున్నత న్యాయస్థానం కలెక్టర్లకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఎవరైనా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు.

**కమిషనర్ మాట్లాడుతూ..** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆపరేషన్ క్లీన్ స్వీప్ పేరుతో గత నాలుగు వారాలుగా ప్రతి శనివారం ప్రత్యేక థీమ్‌తో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. రహదారులు, జంక్షన్లు, రెడ్-యెల్లో స్పాట్ల శుభ్రత, కాలువలు, డ్రైన్లు, వీధుల పరిశుభ్రత, వ్యర్థాల వర్గీకరణపై అవగాహన, మార్కెట్లు, వాణిజ్య ప్రాంతాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టామన్నారు. చివరి వారంలో ప్రజా మరుగుదొడ్ల పరిశుభ్రత, చెత్త పేరుకుపోయిన ప్రాంతాల శుభ్రత పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. నగర శుభ్రత కోసం ప్రభుత్వం, నగరపాలక సంస్థ, పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న కృషిని ప్రజలు గుర్తించి సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, సానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, డీఈఈలు పవన్ కుమార్ రెడ్డి, కృష్ణలత, ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, ఎంటమాలజిస్ట్ సత్యనారాయణ, స్వచ్ఛ సర్వేక్షణ్ కోఆర్డినేటర్లు శ్రీనివాసులు, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




ప్యాపిలి, జూన్ 20 (సీమ కిరణం న్యూస్) : ప్యాపిలి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి అధికారి, శివ కుమార్ గౌడ్ అధ్యక్షతన స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్యం, పరిశుభ్రమైన పరిసరాల నిర్వహణ, చెత్త సేకరణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అధికారులు శివ కుమార్ గౌడ్, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు , మాట్లాడుతూ స్వచ్ఛమైన గ్రామ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను నిర్దేశిత ప్రాంతాల్లోనే వేయాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజల సహకారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు.




# జబ్బర్ బస్సు పై కేసు
# రూ.5.15 లక్షల జరిమానా

డోన్ టౌన్, జూన్ 20,(సీమ కిరణం న్యూస్): డోన్ సమీపంలో అంగుతాడు టోల్ ప్లాజా వద్ద తెల్లవారుజామున ఆర్టీవో క్రాంతి కుమార్ తనిఖీలు చేపట్టారు. బెంగళూరులో చెందిన జబ్బర్ ట్రావెల్స్ బస్సు ఏపీ రోడ్ పన్ను చెల్లించకుండా హైదరాబాద్ నుంచి మైసూర్ వెళుతున్నట్లు గుర్తించారు. దీంతో బస్సు పై కేసు నమోదు చేసి రూ.5.15 లక్షల జరిమానా విధించినట్లు ఆర్డీవో తెలిపారు. రవాణా నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# అసంక్రామక వ్యాధులు, ఓరల్, రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్లపై ఇంటింటి సర్వే

**వైద్యాధికారి డాక్టర్ రాహుల్**



ప్యాపిలి, జూన్ 20 (సీమ కిరణం న్యూస్) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారు లు డాక్టర్ రాహుల్ ఆదేశాల మేరకు ప్రజల్లో అసంక్రామక వ్యాధులు (ఎన్‌సీడీలు) మరియు క్యాన్సర్ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించేందుకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు వైద్య ఆరోగ్య అధికారి రాఘవేంద్ర గౌడ్ తెలిపారు. ఈ సర్వేలో భాగంగా ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి 30 సంవత్సరాలు పైబడిన మహిళలు, పురుషుల ఆరోగ్య వివరాలను నమోదు చేస్తున్నారు. ముఖ్యంగా నోటి క్యాన్సర్ (ఓరల్ క్యాన్సర్), రొమ్ము క్యాన్సర్ (బ్రెస్ట్ క్యాన్సర్), గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) లక్షణాలపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన వారికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. అలాగే మధుమేహం, రక్తపోటు వంటి అసంక్రామక వ్యాధులపై కూడా వివరాలు సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ ప్రజలు సర్వే సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని, ఆరోగ్యానికి సంబంధించిన సరైన వివరాలు తెలియజేయాలని కోరారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా మెరుగైన చికిత్స పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యాన్ని మెరుగుపర్చే లక్ష్యంతో ఈ సర్వే చేపట్టినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో ఏ ఎన్ ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# జూన్ 24న జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన

**జొన్నగిరి లో జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చేపట్టిన గోల్డ్ మైన్స్ ప్రాజెక్టు ప్రారంభం -- విస్తరణ పనులకు శంకుస్థాపన**




కర్నూలు, (సీమ కిరణం న్యూస్): జూన్ 20: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 24వ తేదీన కర్నూలు జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ముఖ్యమంత్రి పర్యటన గురించిన వివరాలు వెల్లడించారు .ఈ పర్యటనలో భాగంగా తుగ్గలి మండలం జొన్నగిరి ప్రాంతంలో ఏర్పాటు చేసిన జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చేపట్టిన గోల్డ్ మైన్స్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రాజెక్టు విస్తరణలో భాగంగా కొత్త ప్రాసెసింగ్ ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. జొన్నగిరిలో జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ దేశంలోనే మొట్టమొదటి పెద్ద స్థాయి ప్రైవేట్ బంగారు గనుల ప్రాజెక్టు అని కలెక్టర్ తెలిపారు. భారతదేశంలో బంగారం వినియోగం అధికంగా ఉన్నప్పటికీ, అవసరాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దేశీయంగా లభ్యమయ్యే బంగారం నిల్వలను శాస్త్రీయ పద్ధతుల్లో వెలికితీసి వినియోగంలోకి తీసుకురావడం ద్వారా దిగుమతుల భారాన్ని తగ్గించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత ఆరు నెలలుగా ప్రాజెక్టు కార్యకలాపాలు వేగవంతమయ్యాయని, ప్రస్తుతం రోజుకు సుమారు 30 కిలోల ప్రాసెసింగ్ సామర్థ్యంతో ప్లాంట్ పనిచేస్తోందని వివరించారు. భవిష్యత్తులో ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అదనపు మౌలిక సదుపాయాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కొత్త ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్య మంత్రి గోల్డ్ మైన్స్ ఏరియా, ప్లాంట్ పరిశీలన పబ్లిక్ మీటింగ్, పార్టీ కేడర్ సమావేశంలో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు వేగవంతంగా జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి.. బాధ్యత తీసుకోవాలి**

**ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కమిషనర్ చల్లా ఓబులేసు**




కర్నూలు (సీమ కిరణం న్యూస్): జూన్ 20 : పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షిం చాలని పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. శనివారం 19వ వార్డు నాగిరెడ్డి కాలనీ పార్కులో హరితాంధ్ర కార్యక్రమంలో భాగంగా పాదచారులకు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు అందరూ నడుం బిగించాలని, ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో ప్రారంభించి కోట్లాది మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రీన్ సిటీ నిర్మాణంలో భాగంగా మొదటి విడతగా 8 వేల మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నాగిరెడ్డి కాలనీ రహదారులపై ఎమ్మెల్యే, కమిషనర్ స్వచ్ఛత పనులు నిర్వహించారు. స్వయం ఎమ్మెల్యే, కమిషనర్ రహదారిపై పడిన చెత్తను శుభ్రం చేసి, చెత్త సేకరణ వాహనాల్లోకి వేశారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈ క్రిష్ణలత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## 19న మార్కెట్లోకి హానర్ 200 లైట్ 5జీ ఇవీ స్పెషిఫికేషన్స్



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ హానర్ తన హానర్ 200 లైట్ 5జీ ఫోన్ ను ఈ నెల 19న భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఇప్పటికే గత జూన్ నెలలో గ్లోబల్ మార్కెట్లలో ఈ ఫోన్ ఆవిష్కరించారు. జూలైలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించిన హానర్ 200 5జీ, హానర్ 200 ప్రో 5జీ ఫోన్లతో జత కలువనున్నది. అమెజాన్ ద్వారా హానర్ 200 లైట్ 5జీ ఫోన్ల విక్రయాలు జరుగుతాయి.హానర్ 200 లైట్ 5జీ ఫోన్ ఫుల్ హెచ్డీం అమోలెడ్ డిస్ ప్లే, 2000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, 1200 నిట్స్ హై బ్రైట్ నెస్ మోడ్ కలిగి ఉంటుంది. ఈ–బుక్, డార్క్ మోడ్ లకు స్క్రీన్ మద్దతుగా ఉంటుంది. 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ గా వస్తున్న ఈ ఫోన్ లో ర్యామ్ వర్చువల్ గా అదనంగా 8 జీబీ పెంచుకోవచ్చు. సియాన్ లేక్, మిడ్ నైట్ బ్లాక్, స్టారీ బ్లూ కలర్ ఆప్షన్లలో ఈ ఫోన్ లభిస్తుంది. 108 మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ రేర్ కెమెరా, 5 మెగా పిక్సెల్ డెప్త్ షూటర్, 2 మెగా పిక్సెల్ మైక్రో షూటర్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50–మెగా పిక్సెల్ వైడ్ యాంగిల్ కెమెరా ఉంటాయి.హానర్ 200 లైట్ 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ మ్యాజిక్ ఓఎస్ 8 వర్షన్ పై పని చేస్తుందీ ఫోన్. హానర్ 200 లైట్ 5జీ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర సుమారు రూ.29,900 (279.99 గ్రేట్ బ్రిటన్ పౌండ్లు) పలుకుతుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 6080 ఎస్వోసీ ప్రాసెసర్, 35వాట్ల వైర్డ్ సూపర్ చార్జర్ మద్దతుతో 4500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. 6.7 అంగుళాల స్క్రీన్, సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ కలిగి ఉంటుంది.

## కదం తొక్కుతున్న మార్కెట్లు




**తొలిసారి 83 వేలపైన సెన్సెక్స్**

**చారిత్రక గరిష్ఠ స్థాయికి సూచీలు**

దేశీయ స్టాక్ మార్కెట్లు కదంతొక్కాయి. రికార్డుల మీద రికార్డులు బద్దలు కొడుతున్న సెన్సెక్స్ మంగళవారం 83 వేల మైలురాయిని అధిగమించింది. మార్కెట్ చరిత్రలో ఇంతటిస్థాయికి చేరుకోవడం ఇదేతొలిసారి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల పవనాలకు తోడు వడ్డీరేట్ల తగ్గింపునకు అమెరికా ఫెడరల్ మొగ్గుచూపే అవకాశం ఉన్నట్లు వచ్చిన సంకేతాలు మదుపరులను కొనుగోళ్ల వైపు నడిపించాయి. నష్టాల్లో ప్రారంభమైన సూచీలకు గ్లోబల్ మార్కెట్లు భారీగా లాభపడటంతో దేశీయ సూచీలు ఎగిశాయి. ఇంట్రాడేలో 160 పాయింట్లకు పైగా లాభపడి 83,152.41 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 90.88 పాయింట్లు అందుకొని చారిత్రక గరిష్ఠ స్థాయి 83,079.66 వద్ద ముగిసింది.మరో సూచీ నిఫ్టీ సైతం లైఫ్టైం హై 25,400 పాయింట్ల పైన ముగిసింది. చివరకు 34.80 పాయింట్లు ఎగబాకి 25,418.55 వద్ద స్థిరపడింది. స్టాక్ మార్కెట్లు పాజిటివ్‌లోనే కదలాడుతున్నాయని, ఫెడ్ వడ్డీరేట్లను పావుశాతం తగ్గించే అవకాశాలుండటం సూచీల్లో జోష్ పెంచిందని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. అలాగే కూరగాయల ధరలు శాంతించడంతో ఆగస్టు నెలకుగాను టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం నాలుగు నెలల కనిష్ఠ స్థాయికి పడిపోవడం కూడా కలిసొచ్చిందన్నారు.

## ట్రయంఫ్ సరికొత్త బైకులు

**ధరల శ్రేణి రూ.2.17–2.40 లక్షలు**




ప్రముఖ వాహన సంస్థ బజాజ్ ఆటో..ప్రీమియం మోటార్‌సైకిళ్ల బ్రాండ్ ట్రయంఫ్‌ను మరింత బలోపేతం చేయడానికి మరో రెండు మాడళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. 400 సీసీ సెగ్మెంట్‌లో విడుదల చేసిన స్పీడ్ టీ4 మాడల్ ధర రూ.2.17 లక్షలుగాను, మై25 స్పీడ్ 400 మాడల్ ధర రూ.2.40 లక్షలుగా నిర్ణయించింది.ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. ట్కస్టైలిష్, పనితీరు, టెక్నాలజీ పరంగా భారీ మార్పులు చేసిన సంస్థ..యువతను దృష్టిలో పెట్టుకొని ఈ బైకు వేగాన్ని మరింత పెంచినట్లు బజాజ్ ఆటో ప్రెసిడెంట్ ఉనిత్ సుమీత్ నారంగ్ తెలిపారు. ట్రయంఫ్ బ్రాండ్‌ను మరింత బలోపేతం చేయడానికి డీలర్ల సంఖ్యను ఈ ఏడాది చివరినాటికి 170కి, అలాగే వచ్చే ఏడాది 200కి పెంచుకోనున్నట్లు ఆయన ప్రకటించారు.బ్రిటన్‌కు చెందిన మోటార్‌సైకిల్ బ్రాండ్ ట్రయంఫ్‌తో గతేడాది జతకట్టిన విషయం తెలిసిందే. చిన్న స్థాయి నగరాలు, పట్టణాల్లో కూడా డీలర్లను నెలకొల్పనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రస్తుతం 75 నగరాల్లో 120 డీలర్లు ఉన్నారు.

## వే2న్యూస్ 117 కోట్ల సేకరణ


ప్రాంతీయ వార్తలు అందించే వే2న్యూస్ మరోసారి భారీ స్థాయిలో నిధులను సమీకరించింది. వెస్ట్‌బ్రిడ్జ్ క్యాపిటల్ నుంచి 14 మిలియన్ డాలర్లు(రూ.117 కోట్లు) సేకరించినట్లు కంపెనీ ఫౌండర్, సీఈవో రాజు వనపాల తెలిపారు.వ్యాపారాన్ని విస్తరించడానికి, బ్రాండ్‌ను మరింత బలోపేతం చేసే ఉద్దేశంలో భాగంగా ఈ నిధులను సేకరించినట్లు చెప్పారు. అలాగే వెంచర్ క్యాపిటలిస్ట్ శశి రెడ్డి కూడా పెట్టుబడులు పెట్టారు కూడా. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే.

## రిలయన్స్ డిజిటల్‌లో ఐఫోన్ 16




రిలయన్స్ డిజిటల్ స్టోర్లలో ఐఫోన్ 16 అన్ని రకాల మాడళ్లు లభిస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని స్టోర్లతోపాటు ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలో కూడా ఈ ఫోన్లు అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది. ఈ ఫోన్లను ముందస్తు బుకింగ్ చేసుకున్నవారికి రిఫండ్ రెండుసార్లు అందిస్తున్నట్లు వెల్లడించింది.గతేడాది వచ్చిన ముందస్తు బుకింగ్‌లతో పోలిస్తే ఈ సారి ఐఫోన్ 16కి విశేష స్పందన లభించిందని, రెండింతలు బుకింగ్‌లు వచ్చాయని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. పలు క్రెడిట్ కార్డులపై రాయితీ కూడా ఇస్తున్నట్లు తెలిపింది.

## నాలుగు నెలల కనిష్ఠానికి టోకు ధరల సూచీ



టోకు ధరల సూచీ శాంతించింది. వరుసగా రెండో నెల ఆగస్టులోనూ టోకు ధరల సూచీ నాలుగు నెలల కనిష్ఠ స్థాయి 1.31 శాతానికి పడిపోయింది. కూరగాయలు, ఆహార, చమురు ధరలు తగ్గుముఖం పట్టడం వల్లనే ధరల సూచీ తగ్గిందని కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది.జూలై నెలలో 2.04 శాతంగా ఉన్న ధరల సూచీ..ఏడాది క్రితం మైనస్ 0.46 శాతంగా ఉన్నది. ఆహారపదార్థాల ధరల సూచీ 3.11 శాతంగా ఉన్నది.

## 108–ఎంపీ కెమెరాతో మార్కెట్లోకి హెచ్‌ఎండీ స్మార్ట్ ఫోన్ స్కైలైన్ ఇవీ డిటైల్స్




నోకియా బ్రాండ్ స్మార్ట్‌ఫోన్లు తయారుచేసే ఫిన్లాండ్ సంస్థ హెచ్‌ఎండీ గ్లోబల్ తన సొంత బ్రాండ్ పేరిట స్మార్ట్ ఫోన్ ను మంగళవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. యూరప్ దేశాల్లో ఆవిష్కరించిన రెండు నెలల తర్వాత 'హెచ్‌ఎండీ స్కైలైన్' అనే పేరుతో ఆవిష్కరించిన ఈ ఫోన్ స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్ 2 ప్రాసెసర్ తో పని చేస్తుంది. 12 జీబీ ర్యామ్, సెల్ఫ్ రిపేర్ కిట్ తోపాటు 4600 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది. యూజర్లు డిస్ ప్లే, బ్యాటరీతోపాటు వివిధ విడి భాగాలను డిసెంబుల్ చేసి, రీ ప్లేస్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఆండ్రాయిడ్ 14 ఓఎస్ వర్షన్ మీద పని చేస్తుందీ స్మార్ట్ ఫోన్. 108 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరాతో కూడిన ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50–మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి.హెచ్‌ఎండీ స్కైలైన్ 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.35,999 పలుకుతుంది. నియాన్ పింక్, ట్విస్టెడ్ బ్లాక్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ఈ–కామర్స్ ప్లాట్ ఫామ్ అమెజాన్‌తోపాటు హెచ్‌ఎండీ ఇండియా వెబ్‌సైట్, ప్రముఖ ఆఫ్ లైన్ రిటైల్ స్టోర్లలో లభ్యమవుతుంది. హెచ్‌ఎండీ స్కైలైన్ ఫోన్ 144 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.55 అంగుళాల ఫుల్ హెచ్డీం (1800ఐ2400 పిక్సెల్స్) పోలెడ్ స్క్రీన్, 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 3 ప్రొటెక్షన్ కలిగి ఉంటుంది. ఆండ్రాయిడ్ 14 ఔటాఫ్ బాక్స్ ఓఎస్ వర్షన్ పై పని చేస్తుంది. 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీతో క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్ 2 ఎస్వోసీ కలిగి ఉంటుంది.హెచ్‌ఎండీ స్కైలైన్ ఫోన్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్) మద్దతుతో 108 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా, 50–మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా, 13 మెగా పిక్సెల్ సెన్సర్ విత్ అల్ట్రా వైడ్ లెన్స్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50–మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. లెఫ్ట్ ఎడ్జ్ వైపు కస్టమ్ బటన్ ఉంటుంది. వేర్వేరు ఫంక్షనింగ్ ల కోసం కస్టమ్ బటన్ పని చేస్తుంది. 33వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 4600 ఎంఏహెచ్ కెపాసిటీ గల రీప్లేసబుల్ బ్యాటరీ ఉంటుంది. 15వాట్ల మ్యాగ్నటిక్ వైర్ లెస్, 5వాట్ల రివర్స్ వైర్ లెస్ చార్జింగ్ మద్దతు కలిగి ఉంటుందీ బ్యాటరీ. వై–ఫై 6ఈ, బ్లూటూత్ 5.2, జీపీఎస్, ఎన్ఎఫ్సీ, ఓటీజీ, యూఎస్బీ టైప్–సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ కోసం చార్జర్ విడిగా కొనుగోలు చేయాల్సి ఉంటుంది. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ తో వస్తోందీ స్మార్ట్ ఫోన్.

## దేశ ఎగుమతి అధోగతి

**ఆగస్టులో 13 నెలల కనిష్ఠానికి క్షీణత**

**34.71 బిలియన్ డాలర్లకు పరిమితం**

**10 నెలల గరిష్ఠానికి వాణిజ్య లోటు**

**రెండింతలైన బంగారం దిగుమతులు**



దేశీయ ఎగుమతులు దారుణంగా పడిపోయాయి. గత నెలలో ఏకంగా 9.3 శాతం క్షీణించాయి. గడిచిన 13 నెలల్లో ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. ఆగస్టులో ఆయా దేశాలకు భారత్ నుంచి జరిగిన ఎగుమతుల విలువ 34.71 బిలియన్ డాలర్లకే పరిమితమైంది. మరోవైపు వివిధ దేశాల నుంచి భారత్‌కు వచ్చిన దిగుమతుల విలువ 3.3 శాతం పెరిగి 64.36 బిలియన్ డాలర్లకు ఎగిసింది. ఇది రికార్డుస్థాయి కావడం గమనార్హం. దీంతోనే వాణిజ్య లోటు సైతం 10 నెలల గరిష్ఠాన్ని తాకుతూ 29.65 బిలియన్ డాలర్లను తాకింది. ఈ మేరకు మంగళవారం విడుదలైన కేంద్ర ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

**వెల్లువలా పసిడి–వెండి**

ఆగస్టులో దేశంలోకి పసిడి, వెండి దిగుమతులు పెద్ద ఎత్తున జరిగాయి. వీటిలో బంగారం విలువ 10.06 బిలియన్ డాలర్లుగా నమోదైంది. గత ఏడాది ఇదే నెలలో 4.93 బిలియన్ డాలర్లుగానే ఉన్నది. అలాగే వెండి దిగుమతులు 727 మిలియన్ డాలర్లకు ఎగిశాయి. నిరుడు 159 మిలియన్ డాలర్లే. దీంతో దేశీయ దిగుమతులు మొత్తంగా పెరగడానికీ ఇవి దోహదం చేశాయి. నిజానికి దేశీయ దిగుమతుల్లో క్రూడాయిల్ వాటానే ఎక్కువ. దేశ ఇంధన అవసరాల్లో 80 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. కానీ పెట్రోలియం ధరలు తక్కువగా ఉండటంతో ముడి చమురు దిగుమతులు ఈ ఆగస్టులో 11 బిలియన్ డాలర్లుగానే ఉన్నాయి.క్రిందటి ఏడాది ఆగస్టుతో చూస్తే ఇది 32.38 తక్కువ. కానీ ఇదే స్థాయిలో బంగారం, వెండి దిగుమతులుండటం.. ఈసారి వాణిజ్య లోటును ఎగదోసింది. అయితే కస్టమ్స్ సుంకాల కోత, పండుగ సీజన్ డిమాండ్ వల్లే ఈ స్థాయిలో గోల్డ్, సిల్వర్ ఇంపోర్ట్స్ జరిగాయని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అంటున్నది. కస్టమ్స్ సుంకాల తగ్గింపు.. స్మగ్లింగ్, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలను తగ్గుముఖం పట్టేలా చేసిందని వాణిజ్య కార్యదర్శి సునీల్ భరత్‌వాల్ చెప్పున్నారు. ఈ ఏడాది జూలైలో ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లో సుంకాన్ని 15 శాతం నుంచి 6 శాతానికి దించిన సంగతి విదితమే.

**సరిహద్దుల్లో కుస్తీ..**

వాణిజ్యంలో దోస్తీ అన్నట్టుగా చైనాతో కేంద్ర ప్రభుత్వం వైఖరి సాగుతున్నది. గత నెల చైనాకు భారత్ నుంచి ఎగుమతులు 22.44 శాతం పతనమై 1 బిలియన్ డాలర్లకు పరిమితమైతే.. చైనా నుంచి భారత్‌కు దిగుమతులు 15.55 శాతం పెరిగి 10.8 బిలియన్ డాలర్లకు చేరాయి. ఈ ఏడాది ఏప్రిల్–ఆగస్టు మధ్య చైనాకు భారతీయ ఎగుమతులు గతంతో చూస్తే 8.3 శాతం దిగజారి 5.8 బిలియన్ డాలర్లుగానే ఉన్నాయి. కానీ చైనా నుంచి భారత్‌కు దిగుమతులు 10.96 శాతం ఎగబాకి 46.65 బిలియన్ డాలర్లను తాకాయి. దీంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య లోటు 35.85 బిలియన్ డాలర్లుగా ఉన్నది.2013–14 నుంచి 2017–18 వరకు అలాగే 2020–21లో భారత్‌కు చైనానే అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. ఇక అమెరికా, యూఏఈ, సింగపూర్, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్, నేపాల్, బెల్జియం, టర్కీ దేశాలకూ భారత్ నుంచి ఎగుమతులు గత నెల పడిపోయాయి. ఇదే సమయంలో యూఏఈ, స్విట్జర్లాండ్, కొరియా, జపాన్, థాయిలాండ్, వియత్నాం, తైవాన్ దేశాల నుంచి భారత్‌కు దిగుమతులు పెరిగాయి. మొత్తానికి అంతర్జాతీయ ఆర్థిక మందగమనం, ఎర్ర సముద్రం సంక్షోభం.. భారతీ ఎగుమతుల్ని దెబ్బతీశాయని కేంద్రం తాజా పరిస్థితులను వెనకేసుకొస్తున్నప్పటికీ, ఇతర దేశాల నుంచి భారత్‌కు దిగుమతులు పెరగడం.. దేశీయ తయారీ రంగాన్ని వెక్కిరిస్తోందని పలువురు ఆర్థిక నిపుణులు ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## జియో దీపావళి ధమాకా ఆఫర్.. ఏడాదిపాటు ఇంటర్‌నెట్ ఫ్రీ

దసరా, దీపావళి పండుగలు వస్తున్న నేపథ్యంలో అనేక కంపెనీలు కస్టమర్లను ఆకర్షించేందుకు అనేక ఆఫర్లను ప్రకటిస్తుంటాయి. ఈ క్రమంలోనే రిలయన్స్ జియో 'దీపావళి ధమాకా' ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ఆఫర్ ద్వారా వినియోగదారులు సంవత్సరం పాటు ఉచిత కనెక్షన్‌ని పొందవచ్చు. దీని ద్వారా మీరు సంవత్సరం పాటు ఉచిత ఇంటర్నెట్‌ని ఆస్వాదించవచ్చు. ఈ ఆఫర్ సెప్టెంబర్ 18 నుంచి నవంబర్ 3, 2024 వరకు మాత్రమే కొనుగోళ్లు చేసే కస్టమర్‌లకు అందుబాటులో ఉంటుంది. అయితే ఈ ఆఫర్ షరతులు ఏంటి, ఎలా తీసుకోవాలనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

**12 నెలల పాటు**

ఈ ఆఫర్‌ను పొందేందుకు కొత్త కస్టమర్లు రిలయన్స్ డిజిటల్ లేదా స్టోర్ల నుంచి రూ. 20,000 కంటే ఎక్కువ విలువైన వస్తువులను కొనుగోలు చేయాలి లేదా కొత్త ఎయిర్‌ఫైబర్ కనెక్షన్ కోసం రూ. 2,222 మూడు నెలల అడ్వాన్స్ ప్లాన్ తీసుకోవాలి. ప్రస్తుతం ఉన్న జియో కస్టమర్లు దీపావళి ప్లాన్‌తో వన్ టైమ్ అడ్వాన్స్ రీఛార్జ్ చేయడం ద్వారా ఈ ఆఫర్‌ను పొందవచ్చు. ఈ ఆఫర్ కింద అర్హత కలిగిన కస్టమర్లు 12 నెలల పాటు ఉచిత సభ్యత్వాన్ని పొందుతారు. మీరు ఈ కూపన్‌ను 30 రోజుల్లోగా రీడీమ్ చేసుకోవాలి.

**కస్టమర్లకుజి**

అదే సమయంలో ఈ కూపన్‌లను రిలయన్స్ డిజిటల్, స్టోర్‌లు, స్టోర్‌లు డిజిటల్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లలో రూ. 15,000 కంటే ఎక్కువ కొనుగోలు చేసేటప్పుడు రీడీమ్ చేసుకోవచ్చు. ఈ ఆఫర్ ద్వారా తమ కస్టమర్లకు దీపావళి షాపింగ్ సమయంలో మెరుగైన అనుభూతిని అందించాలనుకుంటున్నట్లు కంపెనీ తెలిపింది. అంతేకాకుండా డిజిటల్ కనెక్టివిటీని ప్రోత్సహించడమే కంపెనీ లక్ష్యమని వెల్లడించింది.ఈ ఆఫర్‌తో అనేక మంది కస్టమర్లు ఉచిత సబ్‌స్క్రిప్షన్‌ను పొందే అవకాశం ఉంది. అలాగే వినియోగదారులు ఆఫర్ కింద అందుబాటులో ఉన్న కూపన్‌లను నవంబర్ నుంచి అక్టోబర్ 2025 వరకు మాత్రమే ఉపయోగించుకోవాలి. గత నెల రిలయన్స్ ఇండస్ట్రీస్ 47వ వార్షిక సర్వసభ్య సమావేశంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ ఈ దీపావళి నుంచి జియో వినియోగదారులకు 100 వరకు ఉచిత క్లౌడ్ స్టోరేజీని అందించనున్నట్లు ప్రకటించారు.

## నాలుగున్నరేళ్లలో లక్షను రూ.29 లక్షలు చేసిన స్టాక్ ఏకంగా 2818 శాతం గ్రోత్

ప్రస్తుతం స్టా మార్కెట్ చాలా కంపెనీలు తమ ఇన్వెస్టర్లకు మంచి రాబడులను అందిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి చెందిన కంపెనీ రిలయన్స్ పవర్ కూడా దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు మంచి లాభాలను అందించింది. అంతేకాదు దీనిలో ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడిదారులను ధనవంతులను చేసింది. అయితే ఎన్నేళ్లలో ధనవంతులయ్యేరనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. గత కొన్ని రోజులుగా రిలయన్స్ పవర్ షేర్లు రాకెట్ లా దూసుకుపోతున్నాయి. అనిల్ అంబానీ కంపెనీ పవర్ షేర్లు బుధవారం(సెప్టెంబర్ 18న) 5 శాతం పెరిగి రూ.32.98కి చేరాయి.రిలయన్స్ పవర్‌కి సంబంధించి పెద్ద అప్‌డేట్ వచ్చిన నేపథ్యంలో ఈ షేర్లు పుంజుకున్నాయి. రిలయన్స్ పవర్ విదర్భ ఇండస్ట్రీస్ పవర్ లిమిటెడ్ లేదా పవర్ జనరేషన్ కంపెనీకి గ్యారెంటర్‌గా తన ఆర్థిక బాధ్యతను పూర్తిగా నిర్వర్తించినట్లు సెప్టెంబర్ 17న ప్రకటించింది. ఈ నేపథ్యంలో అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్‌కు బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో ఎలాంటి అప్పులు లేవని స్పష్టం చేసింది. జూన్ 30, 2024 వరకు మొత్తం ప్రాతిపదికన కంపెనీ నికర విలువ రూ.11,155 కోట్లు అని కంపెనీ తెలిపింది. విదర్భ ఇండస్ట్రీస్ పవర్ లిమిటెడ్ తన అనుబంధ సంస్థ కాదని, రిలయన్స్ పవర్ తన ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది. %జకీవీ% అసెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కంపెనీ అన్ని వివాదాలను పరిష్కరించుకున్నట్లు వెల్లడించింది.

**2818 శాతం పెరుగుదల**

దీంతో సెప్టెంబర్ 18, 2024న ఈ కంపెనీ షేర్లు రూ.32.98కి చేరుకున్నాయి. ఈ క్రమంలోనే గత నాలుగున్నరేళ్లలో రిలయన్స్ పవర్ షేర్లు 2818 శాతం పెరగడం విశేషం. అనిల్ అంబానీ కంపెనీ షేర్లు మార్చి 27, 2020న రూ.1.13గా ఉండేవి. కానీ ప్రస్తుతం సెప్టెంబర్ 18, 2024 నాటికి ఈ కంపెనీ షేరు ధర రూ.32.98కి చేరుకుంది. అంటే నాలుగున్నరేళ్లలోనే 2800 శాతానికిపైగా పుంజుకుంది. ఈ నేపథ్యంలో ఒక వ్యక్తి మార్చి 27, 2020న రిలయన్స్ పవర్ షేర్లలో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి, తన పెట్టుబడి మొత్తాన్ని అలాగే ఉంచినట్లయితే షేర్ల ప్రస్తుత ధర రూ.32.98 ప్రకారం రూ. 29.18 లక్షలు వచ్చాయని చెప్పవచ్చు.


**గరిష్ఠం**



రిలయన్స్ పవర్ షేర్లు 52 వారాల గరిష్ఠ స్థాయి రూ.38.07కి చేరుకోగా, కంపెనీ షేర్లు 52 వారాల కనిష్ఠ స్థాయి రూ.15.53గా ఉంది. గతేడాదితో పోలిస్తే 73 శాతం వృద్ధి నమోదైంది. సెప్టెంబర్ 18, 2023న ఈ కంపెనీ షేరు విలువ రూ. 19.07గా ఉండేది. ప్రస్తుతం రిలయన్స్ పవర్ షేర్ సెప్టెంబర్ 18, 2024న రూ.32.98కి చేరుకుంది. గత 6 నెలల్లో కంపెనీ షేర్లు 42 శాతం పెరిగాయి. ఈ కాలంలో కంపెనీ షేర్లు రూ.23.23 నుంచి రూ.33కి పెరిగాయి.

## 83,000పైకి సెన్సెక్స్

**25,400 ఎగువ స్థాయికి నిఫ్టీ .. సరికొత్త శిఖరాలకు సూచీలు**




ప్రామాణిక ఈక్విటీ సూచీలు సరికొత్త ఉన్నత శిఖరాలను చేరుకున్నాయి. మంగళవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 90.88 పాయింట్ల లాభంతో 83,079.66 వద్ద, నిఫ్టీ 34.80 పాయింట్ల వృద్ధితో 25,418.55 వద్ద ఆల్‌టైం రికార్డు ముగింపును నమోదు చేశాయి. అంతేకాదు, సెన్సెక్స్ 83,000, నిఫ్టీ 25,400 ఎగువన స్థిరపడటం కూడా ఇదే తొలిసారి. సూచీలు వరుసగా రెండో రోజు పాజిటివ్ జోన్‌లోనే కొనసాగినప్పటికీ, అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లపై నిర్ణయాన్ని బుధవారం ప్రకటించనున్న నేపథ్యంలో పరిమిత శ్రేణిలో ట్రేడయ్యాయి. సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో సగం లాభపడ్డాయి. ఎయిర్‌టెల్, ఎన్‌టీపీసీ, ఎం అండ్ ఎం షేర్లు ఒక శాతానికి పైగా పెరిగాయి. కాగా, బీఎస్ఈలోని స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు 0.13 శాతం వరకు తగ్గాయి. రంగాలవారీ సూచీల్లో రియల్టీ, టెలికాం, యుటిలిటీస్, టెక్, ఆటో స్వల్పంగా లాభపడ్డాయి. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 10 పైసలు పెరిగి 83.76 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడి చమురు పీపా ధర ఒకదశలో 0.25 శాతం తగ్గి 72.52 డాలర్ల స్థాయిలో ట్రేడైంది.స్టాక్ ఎక్ఛేంజీల్లో సోమవారం లిస్టయిన బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ షేర్లు వరుసగా రెండో రోజు అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి. తాజా సెషన్‌లో కంపెనీ షేరు ధర మరో 10 శాతం పెరిగి రూ.181.48కి చేరుకుంది. ఐపీఓ ధర రూ.70తో పోలిస్తే, మొదటి రెండ్రోజుల్లోనే షేరు 159 శాతం పుంజుకుంది.ఓలా ఎలక్ట్రిక్ షేరు ఇంట్రాడేలో 10 శాతం పెరిగి అప్పర్ సర్క్యూట్ స్థాయి రూ.118.40 వద్దకు చేరుకుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com